www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 7 నవంబర్ 2022
5
తూర్పుగోదావరి



## 21న రాజమహేంద్రవరంలో వనసమ్మేళనం

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలు ఈ నెల 21న రాజమహేంద్రవరంలో నిర్వహించే వన సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అంబేద్కర్‌వాది కుండ వినాయక విజయ్ చెప్పారు. రాజమహేంద్రవరంలో అజ్జరపు వాసు, స్వర్ణాంధ్ర రాంబాబు ఏర్పాటు చేస్తున్న వన సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం గౌరీపట్నంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలను ఐక్యం చేసేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఊరు నుండి రాజమహేంద్ర వరం చెరుకూరి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# రియల్ ఎస్టేట్ నేలచూపులు

- తొలగిపోయిన జిల్లా కేంద్రం భ్రమలు
- డైలమాలో వ్యాపారులు, కొనుగోలుదారులు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆశలు...నిరాశలుగా మిగిలాయి. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో గత వైభవం తిరిగి వస్తుందని ఆశించారు. రాజమహేంద్రవరం రూరల్‌లో నూతన కలెక్టరేట్, అప్పటికే ఏర్పాటై ఉన్న అర్బన్ ఎస్‌పి కార్యాలయం ఎస్‌పి కార్యాలయంగా ఏర్పాటు కానున్నాయని ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించటంతో పరిసర ప్రాంతాల్లో ఉన్న భూములకు ఒక్కసారిగా 50 శాతం ధరలు పెరిగాయి. కొనుగోలుదారులు సైతం ఎక్కడైనా కొంచెం స్థలం కొనాలని ఉత్సాహం చూపించారు. దీన్ని అవకాశంగా మార్చుకుని రియల్ వ్యాపారులు రూ.కోట్లు ఆర్జించవచ్చని భావించారు. ఈ నేపథ్యంలో బొమ్మూరులోని కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ ఉన్న పల్లెల్లో అలా అనుకున్నదే తడువు.. ఎంత పడితే అంత ధర పెట్టి స్థలాలు కొన్నారు. తమ దగ్గర డబ్బు లేకపోయినా దొరికిన చోటల్లా అప్పులు చేసి కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పిడింగొయ్యి, కవలగొయ్యి, శాటిలైట్ సిటీ, ధవళేశ్వరం తదితర ప్రాంతాల్లో 30 శాతం నుంచి 70 శాతం వరకూ ధరలు పెరిగాయి. ఉదాహరణకు పిడింగొయ్యిలో గజం రూ.7000 నుంచి కనిష్టంగా రూ.12000, గరిష్టంగా రూ.18000కు చేరింది. హైవే పక్కనే ఉన్న లాలాచెరువు, దివాన్ చెరువు ప్రాంతాలలో ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఎకరాల సంగతి సరేసరి. గతంలో ఎకరా రూ.20 నుంచి 30 లక్షల వరకు ఉన్నవి కోట్లకు చేరాయి. రాత్రికి రాత్రే ఏదో అద్భుతం జరిగిపోతుందనే భ్రమను బ్రోకర్లు విజయవంతంగా అందరిలోనూ కలిగించగలిగారు. గడిచిన 8 నెలల్లో పరిస్థితులు పూర్తిగా తలకిందులయ్యాయి.

**నష్టాల్లో రియల్ రంగం వ్యాపారులు**

జిల్లా కేంద్రం అయితే.. ఒక్కసారిగా పట్టణానికి ఏదో మేలు కలుగుతుంది.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న భూములకు ఎక్కడ లేని గిరాకీ వస్తుందని అనుకున్న భ్రమలు క్రమంగా తొలగిపోయాయి. జిల్లా కేంద్రం ఏర్పడడంతో పాటు.. అందుబాటులో ఉన్న చోట ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడి.. ఆరు నెలలుగా సాధారణ పరిపాలన కూడా జరుగుతోంది. అయినా రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోలేదు. ధరలు పెరిగిందీ లేదు. దీంతో అప్పులు చేసి.. వాస్తవ ధరల కంటే ఎక్కువ ధరలకు భూములు కొన్నవాళ్లు కొనుగోలుదారుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు అమ్ముదామన్నా.. కొనేవాడు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఆశ పడి అప్పులు చేసి కొన్న ప్రతి ఒక్కరూ వాళ్ల స్థాయికి తగ్గట్టు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. దీనికితోడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సమస్యల్లో ఉన్న నేపథ్యంలో కొత్త జిల్లా కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రమైనా అభివద్ధి జరిగే అవకా శాలు కనపడడం లేదు. దీంతో భూములకు ఇప్పట్లో ధరలు పెరిగే అవకాశం కూడా కనిపించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. పలువురు తమకు లాభాల మాట అటుంచి.. కనీసం పెట్టిన పెట్టుబడి ఇచ్చినా స్థలం ఇవ్వడానికి సిద్ధమని చెబుతు న్నారు.

**ఆర్థిక వివాదాలకు కేరాఫ్ అడ్రస్**

రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతున్న సమయంలో అగ్రిమెంట్ల మీద రూ.కోట్ల వ్యాపారాలు జరిగాయి. ఆరునెలలు, తొమ్మిది నెలలు గడుపు పెట్టుకుని స్థలం మొత్తం విలువలో 25 శాతం ఇచ్చి ఉంటారు. గడువులోగా మిగిలిన 75 శాతం చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అనుకున్న ప్రకారం వ్యాపారాలు జరగకపోవడంతో పలువురు గడువు తీరినా ఇవ్వాల్సిన మొత్తం చెల్లించలేక పోతున్నారు. దీంతో తమకు ఇవ్వాల్సిన మొత్తం ఇవ్వకపోతే.. అగ్రిమెంటు సమయంలో ఇచ్చిన 25 శాతం డబ్బు కూడా ఇవ్వమని స్థలం అమ్మిన వాళ్లు మొండికేస్తున్నారు. తాము ఇచ్చిన 25 శాతం మొత్తం మేరకు.. తమకు స్థలం రిజిస్ట్రేషన్ చేయిస్తేచాలని కొన్నవాళ్లు అడుగుతున్నారు. ఇలా వివాదాలు ఏర్పడి.. నిత్యం పెద్దమనుషుల దగ్గరకో.. లేదా పోలీసు స్టేషన్‌కో వివాదాలు వెళుతున్నాయి. మరికొందరు కోర్టును ఆశ్రయిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కొందరికి లాభాలు ఆర్జించి పెడితే.. ఎందరినో నష్టాల ఊబిలోకి నెట్టిందనే చెప్పవచ్చు. ఇక ఇప్పట్లో రియల్ ఎస్టేట్ ధరలు పెరిగే అవకాశం లేదని, తమకు లాభాల మాట దేవుడెరుగు. కనీసం అసలిచ్చినా తమ భూములు అమ్మేస్తామని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. మొత్తం మీద ఆర్థిక వివాదాలకు రియల్ రంగం కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని తెలుస్తోంది.

## సిపిఎం శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సిపిఎం రాష్ట్ర శిక్షణా తరగతులు విజవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ కోరారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో పార్టీ రాష్ట్ర శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆదివారం శ్యామల సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అరుణ్ మాట్లాడారు. దేశం, రాష్ట్రంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితులపై పార్టీ నాయకత్వానికి అవగాహన కల్పించేందుకు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి రానున్న రోజుల్లో ఏ విధంగా కృషి చేయాలో కార్యకర్తలకు ఈ శిక్షణా తరగతుల్లో జాతీయ నాయకులు బోధిస్తారని తెలిపారు. ఈ తరగతులు విజయవంతంగా నిర్వహించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పోలిన వెంకటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు బి.రాజులోవ, నాయకులు రాంబాబు, అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు అండగా నిలుద్దాం

ప్రజాశక్తి-నల్లజర్ల

రోడ్డు ప్రమాదాలకు గురై కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న క్షతగాత్రులైన వారిని తక్షణమే ఆదుకుని ప్రాణం పోసి పునర్జన్మ నిద్దామని ప్రాణదాతలకు ప్రభుత్వం ఒక సందేశాన్ని పంపింది. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఈ అమూల్యమైన సందేశాన్ని ఎపి వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు జివివి.ప్రసాద్ ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ మానవతా దక్పథంతో తోటి వారికి సాయపడే విధంగానూ అందునా హఠాత్ ప్రమాదానికి గురై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వారి విషయంలో మరింత విశాల దక్పథంతో వ్యవహరించి తమ మానవత్వాన్ని చాటుకోవాలని హితవు పలికారు. ప్రాణదాతలైన వారికి ప్రభుత్వం ఖచ్చితమైన భరోసా సైతం ఇచ్చింది. ప్రమాదానికి గురైన వారిని ఆదుకోవాలంటే లేనిపోని పోలీసు కేసులు, సాక్ష్యాలు అంటూ కోర్టులు చుట్టూ తిరగాలనే ఆపోహలు ఆందోళనలు ఇప్పటికీ చాలా మందిలో వున్నాయి. వాటన్నింటికీ ఫుల్ స్టాప్ పెడుతూ ప్రభుత్వం సంకేతాలను సైతం జారీ చేసింది.

## నాడు-నేడు పథకంతో మౌలిక వసతులు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

ప్రజాశక్తి-తాళ్లపూడి

నాడు-నేడు పథకంతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఎన్నో రకాల మౌలిక వసతులు కల్పించామని హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని వేగేశ్వర గ్రామంలో ఐదో నెంబరు అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి ఆదివారం మంత్రి వనిత భూమి పూజ చేశారు. సందర్భంగా నాడు-నేడు పనుల డిఇ జయకర్ మాట్లాడుతూ ఒక్కొక్క నిర్మాణానికి రూ.16 లక్షల చొప్పున మండలంలో 22 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఉపసర్పంచ్ మదన్, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్ ఐసిడిఎస్ సిడిపిఒ ప్రమోద్ కుమారి, సూపర్‌వైజర్ భాగ్యకుమారి, తహశీల్దారు రాధిక రామారావు, పాల్గొన్నారు.

**మహిళా పక్షపాతి సిఎం జగన్**

అన్ని వర్గాల ప్రజలకు సుస్థిరపాలన అందిస్తున్న సిఎం వైఎస్.జగన్ మహిళా పక్షపాతి అని మంత్రి తానేటి వనిత అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని మలకపల్లి గ్రామానికి వచ్చిన మంత్రి తొలుత స్వయం సహాయక సంఘాల గ్రూపు మహిళలతో సమావేశం నిర్వహించారు. వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు దమయంతి పలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం షాపు వద్దని మహిళల ధర్నా


ధర్నా చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండల పరిధిలోని మలకపల్లిలో మద్యం దుకాణం వల్ల సమీపంలోని ధర్మవరం గ్రామానికి చెందిన శ్మశాన భూమిని మందుబాబులు చిందరవందర చేస్తున్నారని అంటూ గ్రామానికి చెందిన మహిళలు ఆదివారం మద్యం దుకాణం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ శ్మశాన వాటికను పాడు చేస్తున్న కారణంగా మద్యం దుకాణాన్ని తొలగించాలని లేనియెడల సంబంధిత వ్యక్తులు శ్మశాన వాటిక రక్షణ కూడా నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ మద్యం దుకాణం వల్ల గ్రామంలోని కొంతమంది వ్యక్తులు బెల్ట్ షాపులు కూడా నిర్వహిస్తున్నారని మహిళలు చెప్పారు. ఈ విషయాలపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మహిళలు అన్నారు. దీనిపై ధర్మవరం వైసిపి నాయకులు రవికుమార్ మాట్లాడుతూ బ్రాందీ షాపు భవన యజమానితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించామని, సమస్య పరిష్కరించుకుంటే మంత్రి వనిత దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తామని అన్నారు.

## చంద్రబాబుకు ప్రజాదరణతో అసూయ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాదరణను వైసిపి జీర్ణించుకోలేకపోతోందని తెలుగు మహిళ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కందుల బాబూరాయుడు పేర్కొన్నారు. నందిగాంలో చంద్రబాబు నాయుడిపై జరిగిన రాళ్ల దాడికి నిరసనగా, జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ రాజమండ్రి పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ, తెలుగు యువత కమిటీ, టిఎన్‌ఎస్‌ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక తిలక్ రోడ్డులోని సాయి బాబా ఆలయం వద్ద 100 కొబ్బరికాయలు కొట్టారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలే విజయలక్ష్మి, కందుల బాబు రాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ తీరును తప్పు పట్టార. జగన్ దొంగ దెబ్బ తీయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నందిగామలో కరెంటు తీసేసి రాళ్ల వేయించడాన్ని బట్టి చూస్తే జగన్ ఎంతగా భయపడుతున్నాడో ఇట్టే అర్థమవుతుందని తెలిపారు. దీని ద్వారా జగన్ పాలనలో శాంతి, భద్రతల వైఫల్యాన్ని అతనే చాటుకున్నట్లయిందన్నారు. భౌతిక దాడుల ద్వారా ప్రతిపక్ష నాయకుడిని భయపెట్టాలను కోవడం సరికాదనాన్రు. ఈ కార్యక్రమంలో ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, ఎం.అజయ్ రత్నాకర్, కాకర్ల సుజనా చౌదరి, మీసాల నాగమణి, టి.సాయి దీపక్, కె.శ్యామల, బి.ఆదిలక్ష్మి, టి.లలితా, రమణ కుమారి, దొంగ నాగమణి, కానేటి కపామణి, తుల్లి పద్మ, కల్పన, గొర్రెల రమణి, కూరాకుల తులసి, సింహా నాగమణి, తోరాటి శ్రీను, రోహిత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'



పన్నుల రూపంలో మీరే చెల్లించాలి..!!


పంట కోత ప్రయోగం

## రెండుచోట్ల పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

అధిక వర్షాలు తెగుళ్ల వల్ల పంటల దిగుబడి తగ్గిన రైతులను ప్రభుత్వం ఆదుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. మండలంలోని బయ్యవరం తాడిపూడి గ్రామాల్లో వరి పంట పండిస్తున్న రెండు పొలాల్లో ఆదివారం వరి పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రుచిత గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరి కోత ప్రయోగంలో ఎకరానికి 32 బస్తాలు దిగుబడి వచ్చినట్టు గుర్తించామన్నారు. ఈ పంట కోత ప్రయోగంలో ఆయా పొలాలకు చెందిన రైతులు కుడిదాల నారాయణరావు, వ్యవసాయ సహాయకులు ఈశ్వర్ భార్గవ్ సాయి ప్రయోగాల నమోదుకు స్పాన్సర్ హెచ్‌డిఎఫ్‌సి ప్రతినిధి పోసి పాల్గొన్నారు.

### 150 మందికి చీరల పంపిణీ

ప్రజాశక్తి-కడియం

ముఖ్యమంత్రి జగన్ ప్రజాసంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని కడియపులంకలో ఆదివారం ఘనంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ 150 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందిస్తూ, ఆర్థిక భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరజాల బాబు, తిరుమలశెట్టి శ్రీనివాస్, ఈలి గోపాలం, తాడాల చక్రవర్తి, దొంతంశెట్టి భద్రయ్య, భీమిరెడ్డి నాగేంద్ర పాల్గొన్నారు.

### 'పరివర్తన'పై అవగాహన

ప్రజాశక్తి-దేవరపల్లి

మండలంలోని గౌరీపట్నంలో ఎస్ఇబి, దేవరపల్లి పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సారా రహిత గ్రామంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఇబి సిఐ విటి.సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు బసంతి, సుధీర్, భార్గవి, ఎస్‌హెచ్ఒ ఎస్ఐ శ్రీహరిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలో ఆదివారం నిర్వహించిన స్పెషల్ కాంపైన్ 'ఓటర్ కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధానం కార్యక్రమంలో భాగంగా తహశీల్దారు మహమ్మద్ మక్సూద్ ఆలీ మండలంలోని పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నల్లజర్ల హైస్కూల్లో పరిశీలన అనంతరం అక్కడకు వచ్చిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క ఓటర్ తమ ఓటర్ కార్డుకు ఆధార్ నెంబర్ లింక్ చేసుకోవాలని సూచించారు. వీరితో పాటు నల్లజర్ల సొసైటీ చైర్ పర్సన్ కారుమంచి రమేష్, డిప్యూటి తహసీల్దార్ వి.కిషోర్ కుమార్, ఎలక్షన్ ఆపరేటర్ కె.యోహాను పాల్గొన్నారు.

### ప్రసాద్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కానూరుకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు సాధనాల ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం పలువురు నాయకులు పరామర్శించారు. టిడిపి నిడదవోలు మండల మాజీ అధ్యక్షులు మారిశెట్టి వీరవెంకట సత్యనారాయణ, పందలపర్రు సొసైటీ మాజీ అధ్యక్షులు అత్తిలి సోమశేఖర్, గూడా సత్యనారాయణ, గంద్రోతు సురేంద్ర, ఎలికే కష్ణారావు, పెన్నాడ క్రాంతి ఉన్నారు.

### శిథిలావస్థకు చేరుతున్న పేదల ఇళ్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్న లక్షలాది ఇళ్లను శిథిలావస్థకు చేర్చడం, ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్లను అన్యాయంగా కూల్చేయడమే జగన్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజా వేదిక కూల్చివేతతో జగన్ పాలనలో రాష్ట్రంలో కూల్చివేతల పర్వం సాగుతోందని విమర్శించారు. అర్హులకు ఇవ్వకుండా అలాగే ఉంచేసిన లక్షలాది టిడ్కో ఇళ్లు, ఇప్పటం గ్రామం సంఘటనలే అందుకు నిదర్శనమని దుయ్యబట్టారు. ఇప్పటం గ్రామంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు తొలగించారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయన్నారు. దాడులు, కూల్చివేతలు, హింస, అక్రమ అరెస్టులు కామన్ అయిపోయాయన్నారు. కూల్చడం కాకుండా ఏదైనా కట్టి చూపించాలని ఎద్దేవా చేశారు.

## తిరుమలలో ఇంజినీరింగ్‌పై సెమినార్


సెమినార్‌లో మాట్లాడుతున్న తిరుమలరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తిరుమల విద్యాసంస్థల వేదికగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆదివారం 'ఇంజనీరింగ్ టెక్నాలజీస్ అండ్ ఆపర్చునిటీ ఫర్ ఇండియన్ యూత్' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని 12 కాలేజీల నుంచి 180 మంది ఇంటర్మీడియట్ మొదటి, రెండు సంవత్సరాల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఇంజినీరింగ్, వైద్య విద్య, మానేజ్‌మెంట్, అకౌంటెన్సీ, ఎంటర్‌ప్రెన్యుయర్షిప్ అనే అంశాలపై 15 మంది వివిధ రంగాల్లోని నిష్ణాతులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వీరిలో వివిధ యూనివర్సిటీలు, కాలేజీల్లో పని చేసిన ప్రొఫెసర్లు, అణుశక్తి, స్పేస్, ఆయిల్ అండ్ గ్యాస్, ఆల్టర్నేట్ ఎమర్జెన్సీ సోర్స్, ఫార్మసీ, ఇమ్మునైజేషన్ వంటి రంగాలలోని సైంటిస్టులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తిరుమల విద్యాసంస్థలో జరగడం తమకు గర్వకారణమని విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు.

## వైఎస్ఆర్‌కి ఘన నివాళి


కడియంలో పావురాలను ఎగరేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ధవళేశ్వరం, దేవరపల్లి, కడియం

ప్రజా సంకల్పయాత్ర ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ధవలేశ్వరంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎసిపి నాయకులు తలారి ప్రసాద్, సాధనాల శివ, గోలి దేవకుమార్, దేవులపల్లి సరిత రాణి, ఎన్‌వి.శేఖర్, పెన్నాడ జయ, మెండు రాజేష్, షట్టర్ బాషా, హమీద్ బాషా, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంకల్పయాత్ర ఐదేళ్లపూర్తి చేసుకున్న సందర్భంగా దేవరపల్లి మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు కూచిపూడి సతీష్, ఎఎంసి చైర్మన్ జనార్ధన్ రావు, ఎంపి కెవికె.దుర్గారావు, జెడ్‌పిటిసి స్వర్ణలత, సర్పంచ్ కడిమి వీరకుమారి, వైసిపి నాయకులు దుగ్గిన గంగాధర్ రావు, కవల శ్రీను, పచ్చ రాంగోపాల్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. కడియం జగనన్న బాలల ఆనంద వేదికలో భారీ ఉత్సవాలు నిర్వహించారు. వైఎస్.జగన్ చిత్రపటానికి పూలాభిషేకం చేసి , భారీ కేకు కోశారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు మాట్లాడారు.

## గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి -దేవరపల్లి

ఆదివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని ప్రతి ఒక్కరూ గ్రంథాలయం ద్వారా జ్ఞాన సముపార్జన పొందాలని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రంథాలయాల ఆవశ్యకత గురించి మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పట్ల అత్యంత శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపిపి కెవికె దుర్గారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.జనార్ధన్, గ్రంథ పాలకులు కెవి.ప్రసాద్, జి.అనిత మరియు స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రావిపాటి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వేమగిరి గ్రామానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆయన నివాస ప్రాంగణంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. రాజమహేంద్రవరం బొల్లినేని (కిమ్స్) ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉదయ్ అండ్ టీమ్ వైద్యులు వివిధ రకాల పరీక్షలు, ఇసిజి నిర్వహించి పేషేంట్లకు వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. క్యాంపు ఏర్పాటు చేసిన రావిపాటిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మెల్లెం భాస్కరరావు, పితాని శ్రీనివాస్, వెలుగుబంటి పరమేశ్వరరావు, పలివెల నాగేశ్వరరావు, కాకులపాటి సోమరాజు, కొమనాపల్లి స్వదీప్, చింతపల్లి రాజ్‌కుమార్, కొప్పిశెట్టి జయప్రకాష్, మెల్లెం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న సంఘ సభ్యులు

## వన సమారాధనలో మొక్కల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని వివిధ గ్రామాలలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామాజిక వర్గాల వారీగా వన సమారాధనలు ఘనంగా నిర్వహించారు. పాలంగి షిరిడి సాయిబాబా ఆలయ సమీపంలో పాలంగి శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తులసి, ఉసిరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొర్లేపర సుబ్బారావు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట ఉండేలా, ఆరోగ్యాన్ని చేకూర్చే ఉసిరి, తులసి మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సింహాద్రి గుప్త, సభ్యులు ముత్తా రాజేశ్వర రావు, పచ్చిపులుసు పుల్లేశ్వరరావు, అత్యం మూర్తి, గమిని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తాడిపర్రు గ్రామంలో బ్రాహ్మణులు సమారాధన నిర్వహించారు.



స్థానికులతో మాట్లాడుతున్న మద్దిపాటి

## బాధిత కుటుంబాలకు మద్దిపాటి పరామర్శ

ప్రజాశక్తి-గోపాలపురం

టిడిపి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో బాధ్యతగా పనిచేయాలని పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు పిలుపునిచ్చారు. గోపాలపురంలో ఇటీవల మృతి చెందిన మాజీ జడ్పిటిసి కొప్పాక అబ్బులు, సీనియర్ నాయకులు ముప్పిడి సుందర్రావు, షేక్ హుమాయున్ మనవరాలు మృతి చెందగా వారి కుటుంబాలను స్థానిక నాయకులతో కలిసి మద్దిపాటి పరామర్శించారు. అనంతరం ఆయన స్థానిక యువతతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో యువత రాజ్యాధికారమే ధ్యేయంగా ఐక్యమత్యంతో పని చేయాలని ఆయన సూచించారు. ముందుగా ఎర్రంపల్లేమ్మ గుడి వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఈలి శరత్ బాబు, మద్దిపాటి రమేష్, మాజీ సర్పంచ్ తానేటి వీరరాఘవులు, రాపాక జయరాజు, కూనపోం ప్రసాద్ బాబు, కొడవటి గంగరాజు, కొడవటి పెద్ద వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కరుటూరి వన సమ్మేళనం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని తీపర్రు గోదావరి పుష్కర్ ఘాట్ గంటాలమ్మ గుడి ప్రాంతంలో ఆదివారం కరటూరి వెల్ఫేర్ అసోసియేషన్ తణుకు వారి వన సమ్మేళనం ఉత్సాహంగా సాగింది. ఆత్మీయ సమ్మేళనం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కుటుంబ సభ్యులతో ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆత్మీయతను పంచుకున్నారు. కరటూరి కుటుంబం జిల్లాలో పలు ప్రాంతాల నుండి కాక ఇతర రాష్ట్రాలలో పలు విభాగాల్లో స్థిరపడిన డాక్టర్స్ ఇంజనీర్స్ నాయకులు కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనానికి వచ్చారు. సుమారు 1500 మంది వరకు కుటుంబ సమేతంగా వన సమారాధనలో పాల్గొన్నారు. సుధీర ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో వచ్చి ఆప్యాయత అనురాగాలతో సాయంత్రం ఆటపాటలు క్విజ్ పోటీలతో గోదావరి పరీవాహక ప్రాంతంలో మిత్రులతో గడిపి ఆప్యాయతను చాటుకున్నారు.

# ఇంధన వనరుల వినియోగంపై అవగాహన

## ఎన్‌రెడ్‌క్యాప్ పీడీ రామరాజు



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఇంధనవనరుల వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకుని వాటిని ఉపయోగించుకోవాలని న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్ రెడ్ క్యాప్) జిల్లా పీడీ పివి.రామరాజు అన్నారు. తరగని ఇంధన వనరులను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వ సబ్సిడీలతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. సోలార్ వీధి దీపాలు, సోలార్ ఇంటి దీపాలను విద్యుత్ సదుపాయం లేని చోట్ల సైతం కూడా అమర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటిని అటవీ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పలు అంశాలను ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు.

**సోలార్ ద్వారా ఉపయోగాలు ఏమిటి.?**

సోలార్ పలకలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వినియోగదారులకు విద్యుత్ పెట్టుబడి ఆదా అవుతుంది. తద్వారా గ్రీన్ ఎనర్జీ వస్తుంది. వాతావరణంలో కాలుష్యం కూడా తగ్గుతుంది. సోలార్ ద్వారా మన విద్యుత్ మనమే పొదుపు చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఒకసారి ఏర్పాటు చేసుకున్న సోలార్ పలకలు 25 సంవత్సరాల వరకు పనిచేస్తాయి.

**ఒక గహవినియోగానికి ఎంత ఖర్చు అవుతుంది.?**

ఒక సాధారణ గహానికి సోలార్ ఏర్పాటుకు సుమారు రూ.1.5 లక్షల పెట్టుబడి ఖర్చవుతుంది. 3 కిలోవాట్స్ యూనిట్స్ కరెంటు అవసరం ఉంటుంది. ఇలా విద్యుత్ ఆదా వల్ల నాలుగేళ్లలోనే పెట్టుబడి ఖర్చు మిగులుతుంది. ఒక కిలోవాట్ కరెంటు కోసం 100 అడుగుల పలకలను ఏర్పాటు చేస్తే సరిపోతుంది. నీడ పడని ఏరియాలో వీటిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

**జిల్లాలో ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు.?**

జిల్లాలో మూడేళ్ల క్రితం 10 భవనాలకు మా సంస్థ ద్వారా సోలార్ సిస్టం ఏర్పాటు చేశాం. కిర్లంపూడి మండలం వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లవరం మండలం ఓడలరేవు జిల్లా పరిషత్ పాఠశాలకు, శంఖవరం మండలం మోడల్ స్కూల్, రాజమహేంద్రవరంలో కోర్టు కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశాం.

**సోలార్ వీధి లైట్ల పనితీరు ఎలా ఉంది.?**

పుదుచ్చేరి రాష్ట్రం యానాం, పి.గన్నవరం మండలం పశువుల్లంకలలో సుమారు 250 సోలార్ స్ట్రీట్ లైట్లను గతంలో ఏర్పాటు చేసాం. ఒక్కో దానికి సుమారు రూ.21 వేల ఖర్చుతో వీటిని అమర్చాము. 12 గంటలు వెలిగి




ఉండేలా టైమర్ బాక్స్‌లను ఏర్పాటు చేశాము. ఎవరైనా ఆసక్తి ఉన్న వారు తమను సంప్రదిస్తే నెడ్ క్యాప్ సంస్థ ద్వారా వీటిని అమరుస్తాము.

**విద్యుత్ వాహనాలు పని తీరు ఎలా ఉంటుంది.?**

జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 10 వేల విద్యుత్ వాహనాలు (ద్విచక్ర, కార్లు) ఉన్నాయి. ఒకసారి ఛార్జ్ చేస్తే 400 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇప్పటి వరకూ కారుకు 6 గంటల పాటు ఛార్జ్ చేయాల్సి వచ్చేది. ఇప్పుడు 45 నిమిషాల్లోనే చేయవచ్చు. త్వరలో ఎంపిక చేసిన కొన్ని చోట్ల ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. వీటి ఏర్పాటుకు తమ సంస్థ సహకారం ద్వారా ప్రైవేటు వ్యక్తులు ముందుకు వస్తున్నారు.

**ఉమ్మడి జిల్లాలోని ఎన్ని ప్రాంతాల్లో స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు.?**

జిల్లాలోని 13 ప్రాంతాల్లో విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఎన్ రెడ్ క్యాప్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. తొలుత ఆర్‌టిసి బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.



ల్యాబ్ ప్రారంభోత్సవం

## నాణ్యమైన సేవలతో గుర్తింపు

ప్రజాశక్తి-తాళ్లపూడి

వివిధ రకాల వైద్య పరీక్షల కోసం ల్యాబ్‌కు వచ్చే ప్రజలకు మంచి సేవలు అందిస్తూ గుర్తింపు పొందాలని జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ అన్నారు. మండలంలోని ప్రక్కిలంకలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన యాపిల్ డయాగ్నస్టిక్ ల్యాబ్‌ను ఆదివారం శ్రీలేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా ల్యాబ్ యజమాని నరేష్ వర్మ మాట్లాడుతూ ప్రజలు వైద్య పరీక్షల కోసం ద్వారా ప్రాంతాలకు వెళ్ళక్కర్లేకుండా అత్యాధునిక యంత్ర పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌లో గంటల వ్యవధిలోనే రిపోర్టులు అందజేస్తామని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ఒఎన్‌జిసి ఉద్యోగి ఒబిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎల్ఎస్.రాజు, ఎపి స్టేట్ టెక్నికల్ బోర్డు కార్యాలయ సిబ్బంది ఆర్.బాపిరాజు, రాజానగరం స్టేషన్ ఎఎస్ఐ శ్రీనివాస్, తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, యాళ్ల బాబూరావు, టిడిపి నాయకులు ఎ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తోట

మండలంలోని ఏడిద గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులు ప్రారంభించారు. ఏడిద సొసైటీలో ప్రారంభోత్సవంలో మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ రైతుకు మద్దతు ధర కలిగించేలా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నూతన విధానాలు అవలంబిస్తోందన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ తులసి మాట్లాడుతూ 2022-23 ఖరీఫ్‌కు 331 రైతు భరోసా కేంద్రాల ద్వారా 3.53 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా ఉందన్నారు. 100 కేజీల ఏ-గ్రేడ్ ధాన్యం రూ.2060, సాధారణ రకం రూ.2040 చొప్పున కొనుగోలు చేస్తామని తులసి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## కలశాల పూజలో పాల్గొన్న ఎంఎల్‌ఎ చిర్ల

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం మండలం గోపాలపురంలో నిర్వహించిన కలశాల పూజలో ఎంఎల్‌ఎ, ప్రభుత్వ చీఫ్ విప్ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ చిర్ల స్వగృహంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల అయ్యప్ప దీక్షాపరులు వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలశాలతో ఊరేగింపు నిర్వహించారు.



## నేరాలు ఘోరాలు

### నీట మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మతి చెందిన సంఘటనపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ జి. వెంకటేశ్వరరావు కథనం ప్రకారం ఎన్.కొత్తపల్లికి చెందిన అంగాని సత్యనారాయణ (45) వివాహితుడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సత్యనారాయణ గ్రామంలోని అల్లిపర్ర వద్ద మురుగు కాలువలో చేపల కట్టు దగ్గరకు శనివారం సాయంత్రం వెళ్లి ఉదయం వరకు రాకపోవడంతో కుటుంబీకులు అతని కోసం గాలించారు. చేపల కట్టు వద్ద సత్యనారాయణ నీట మునిగి శవమై కనిపించాడు. మతుని కుమారుడు గోవిందరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### పీడీ యాక్ట్‌లో జైలు శిక్ష

ప్రజాశక్తి - సీతానగరం

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలతో పలు సారా కేసుల్లో నిందితులకు జైలు శిక్ష విధించారు. ఆదివారం కోరుకొండ ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సారా కేసుల్లో పలుమార్లు పట్టుబడి, మరలా సారా అమ్మకాలకు పాల్పడుతున్నందుకు ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన తలారి బేబీ పై ఆదివారం పిడి యాక్ట్‌ను అమలు చేశారు. సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ తలారి బేబి పై ఒక్క సంవత్సరం జైలు శిక్ష అమలులో ఉంటుందన్నారు. కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాలలో ఎవరైనా సారా అమ్మకాలు చేయటం, సారా తయారు చేయడం, రవాణా చేయటం చేస్తూ, మానకుండా ఉన్నవారు కఠినమైన శిక్షకు గురవుతారని హెచ్చరించారు.

### డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -గోకవరం

మండల కేంద్రమైన గోకవరం రాజా పబ్లిక్ స్కూల్ వెనుక వీధిలో కొంతకాలంగా డ్రైనేజీ లేక అక్కడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు దృష్టికి ఆ వీధి ప్రజలు తీసుకువచ్చారు. ఈ డ్రైనేజీ సమస్యను స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు దృష్టికి ఎంపిపి తీసుకెళ్లారు. ఎంఎల్ఎ ఆదేశానుసారం ఆదివారం డ్రైనేజీ నిర్మాణానికి సుంకర శ్రీవల్లి వీరబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి వరసల ప్రసాద్, పులపర్తి బుజ్జి, చిటికెల పాండు, పల్లెలు బాబి, శ్రీను పాల్గొన్నారు.

# నిలిచిపోయిన ఉపాధి హామీ పనులు

- 640 మంది కూలీల ఎదురుచూపు
- రూ.30 లక్షల పనులు జరగని వైనం
- స్పందించని అధికారులు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి -రామచంద్రపురం

ఉపాధి హామీ పనులు గత ఆరు నెలలుగా నిలిచిపోయాయి. ఉపాధి హామీ పనుల కోసం కూలీలు ఎదురుచూస్తునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించి వారికి కొంత సొమ్ము అందించాలని పట్టణ ప్రాంతాలకు వలసలు తగ్గించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రం రూపొందించింది. దీనిని అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున 2005లో ప్రారంభించారు. ఈ పథకం ప్రకారం కూలీలకు కనీసం వంద రోజులు పని దినాలు కల్పించాలని పనిలేదని అభ్యర్థించిన కూలికి 14 రోజుల్లో గా పని కల్పించకపోతే కొంత నగదు చెల్లించాలని ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది రాజపురం నియోజకవర్గం లోని తోటపేట గ్రామపంచాయతీ పరిధిలో మే నెల నుండి 6 నెలలుగా ఇక్కడ ఉపాధి హామీ పథకం పనులు నిలిచిపోయాయి ఇక్కడ పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ అభ్యంతరంగా మానివేయడంతో ఇప్పటివరకు పనులు జరగలేదు. గ్రామంలో మొత్తం 32 గ్రూపులు ఉండగా 640 మంది కూలీలు ఉపాధి పనులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ గ్రామంలో ఆరు నెలలుగా పనులు నిలిచిపోవడంతో కూలీలు పలుమార్లు అధికారుల దష్టికి తీసుకువెళ్లారు. అయినా ఫలితం లేదు దీంతో సుమారు రూ.30 లక్షలు విలువైన పనులు ఎంతవరకు పూర్తి కాలేదు కనీసం కూలీలకు పని కల్పించగా పోవడం వల్ల పరిహారం చెల్లించలేదు. పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి అని కూలీలంతా ఎదురుచూస్తున్నారు. మరో మూడునెలల్లో ఈ ఏడాదిలో ఉపాధి హామీ పనులు పూర్తికావాల్సి ఉండగా ఇప్పటికీ అవి పూర్తికాలేదు. ఎప్పటికైనా అధికారులు స్పందించి తోటపేటలో కూలీలకు పనులు కల్పించాలని, దీనిపై అధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలని దీనికి సీనియర్ మేట్లలో ఒకరిని ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించే వీలున్నప్పటికీ రాజకీయ నాయకుల వత్తిడితో ఎంతవరకు ఆ పోస్ట్ ని ఖాళీగా ఉంచి కూలీలకు పనులు లేకుండా చేశారని పలువురు ఆరోపిస్తున్నారు.

గ్రామంలో రాజకీయాలను పక్కనపెట్టి వెంటనే ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఎన్ఆర్‌జిఎస్ నిధులు సద్వినియోగం చేయాలని గ్రామస్తులు కూలీలు అధికారులను వేడుకుంటున్నారు.

**అధికారులతో మాట్లాడి వివరాలు తెలియజేస్తా**

తోటపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు ఆరు నెలలుగా నిలిచిపోవడంతో రామచంద్ర పురం ఎంపిడిఒ కీర్తి స్పందనను వివరణ కోరగా ఆ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేదని దీనివల్ల పనులు నిలిచిపోయాయన్నాఉ. తాను ఇటీవలే విధులకు రావడం వల్ల దీనిపై పూర్తి వివరాలు చెప్పలేనని సోమవారం దీనికి సంబంధించిన అధికారులతో మాట్లాడి వివరణ ఇస్తానని అన్నారు.



జొన్నాడ వద్ద జాతీయ రహదారిపై బోల్తా పడిన ఊక లారీ

# జాతీయ రహదారిపై ఊక లారీ బోల్తా

- డ్రైవర్, క్లీనర్‌కు స్వల్పగాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

216 నెంబరు జాతీయ రహదారిపై మండలంలోని జొన్నాడ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఆదివార ఊక లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్లకు స్వల్ప గాయాలయ్యాయి. హైవే పెట్రోలింగ్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. జొన్నాడ నుంచి ఊకలోడుతో వస్తున్న లారీ జాతీయ రహదారిపైకి వేగంగా వస్తోంది. ఈ క్రమంలో జొన్నాడ వద్ద గల డివైడర్‌ను దాటి రాజమహేంద్రవరం వైపు వెళ్లేందుకు తిరుగుతూ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ తో సహా అతని ప్రక్కన ఉన్న క్లీనర్ కి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. కాగా లారీ జాతీయ రహదారిపై అడ్డంగా పడినప్పుడు ఇతర వాహనాలు రాలేనందున ప్రమాదం తప్పిందని ఎఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా హైవే సిబ్బంది సహాయంతో హైవే పెట్రోలింగ్ పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. అలాగే క్షతగాత్రులను ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ పై తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టారు.



ఎఎస్ఐవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

**ఇంటి పట్టా పోయినది**

పట్టా నెంబరు : HSA 270/89
పట్టాదారుని పేరు : పిట్టా లాజరస్
S/o. పిట్టా సూర్యప్రకాశం
గ్రామం: సూర్యారావుపాలెం,
ఉండ్రాజవరం మండలం, తూ.గో.జిల్లా.
దొరికిన వారు దయచేసి ఈ ఫోన్ నెంబరుకు
తెలుపగలరు సెల్. నెం : 9849143858

**దస్తావేజు పోయినవి**

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, అచ్చుతాపురత్రయం కాపురస్తులు నామాడి సత్యనారాయణ (లేటు) గారి కుమారుడు నామాడి వెంకట సుధాకర్ గారు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా ఆస్థి తాలూకు అనగా ది.16-03-2016వ తేదీన కాకినాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన సవరణ దస్తావేజు నెం. 2608/2016 ను జిరాక్సు నిమిత్తం ది.24-10-2022వ తేదీన అచ్చుతాపురత్రయం నుండి రామేశ్వరంలో గల జిరాక్సు షాపుకు తీసుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.

నామాడి వెంకట సుధాకర్
సెల్: 9494170244

## నాటికలపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్



నాటికలు, నృత్యాలపై శిక్షణ ఇస్తున్న శ్రీనివాసరావు

సామర్లకోట మండలం మాధవపట్నం జమునానగర్ కాలనీ అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల మందిరంలో విద్యార్థులకు నాటికలు, నృత్యాలపై ప్రజానాట్య మండలి కళాకారులు ఆదివారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు కన్వీనరు అంగర గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ప్రజా నాట్యమండలి నాయకులు జె.శ్రీనివాసరావు బృందం, కల్చరల్ టీమ్ లీడర్ హేమంత్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల మందిరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




పేరవరం గ్రామంలో అవగాహన ర్యాలీ

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు కోర్టు న్యాయమూర్తి కె.భాను పిలుపునిచ్చారు. మండలంలోని పేరవరంలో సర్పంచ్ బేరి వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను వివరించారు. అనంతరం ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బుగతా శివ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతిలో వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ఆవశ్యకతను ఆయన వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్.వెంకట్రావు, ఆకుల హరిబాబు, పిల్లి బలరాముడు, అవసరాల దేవి, ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**దస్తావేజులు పోయినవి**

ది.17-09-2022 సం॥రం తేదీన ఉదయం సుమారు 11:00 గం॥లకు నేను (1) రిజిష్టరు దస్తావేజు నెం. 421/2004, తేదీ 16-02-2004 మరియు (2) రిజిష్టర్డు దస్తావేజు నెం. 1/2000, తేదీ 31-12-1999 ఎస్.ఆర్.ఓ. కడియం, ధవళేశ్వరం క్వారీ రోడ్, డో.నెం. 18-353, బ్లాక్ నెం. 18, ఆర్.ఎస్.నెం. 337, 798-77 చ॥గ॥కు చెందిన (ప్రస్తుతం బొమ్మూరు నుండి రాజవోలు రోడ్ ఏరియాకు చెందినది)వి నేను, నా కుమారుడు కాలెపు విజయ రాజులు కలిసి సదరు దస్తావేజులను ప్లాస్టిక్ కవరులో పెట్టి మోటారు సైకిల్ హుక్కుకు తగిలించి, జాంపేట శివాలయం, రాజమండ్రి నుండి దానవాయిపేట జిరాక్స్ సెంటర్‌లో జిరాక్సు తీసుకోవడానికి వెళ్ళు చుండగా మార్గమధ్యములో సదరు దస్తావేజులు కవరుతో సహా పడిపోయినవి. ఎంత వెదికిననూ మాకు దొరకలేదు. ఎవరికైనా దొరికినచో నాకు అందచేయండి.
రాజమహేంద్రవరం, 6-11-2022.

కాలెపు చాముండేశ్వరి
డో.నెం. 46-6-34, శివాలయం వీధి,
జాంపేట, రాజమహేంద్రవరం-3.
సెల్ నెం. 84660 65811

మహారాజశ్రీ రాజమండ్రి ప్రిన్సిపల్ జిల్లా కోర్టులో
Tr.OP.No. 41/2021

బిట్వీన్:
కొమ్మూరి సూర్యనారాయణ మూర్తి
...వాది /పిటీషనర్
మరియు
1) అడపా శివయ్య, తండ్రి: ఎరకయ్య, వయసు 41, కాపు, మెరక చామవరం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు గల దావాలో మొదటి ప్రతివాది అయిన మీకు కోర్టు వారి నుంచి ఎన్నిసార్లు సమన్లు పంపించిన మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయు చున్నందున మీకు సమను నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది.15-11-2022వ తేదీన ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10:30 లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావా పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
కోల్లా వీర్రాజు
అడ్వకేట్, ప్రత్తిపాడు.
సెల్: 98661 46075

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189